

రెడ్డి కళాశాల వద్ద అమ్మవారిని దర్శించుకుంటున్న స్పీకర్ గడ్డం ప్రసాదరావు తదితరులు



అంబర్‌పేట మహాకాళి ఆలయంలో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు



అంబర్‌పేట మహాకాళి ఆలయంలో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొన్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ తదితరులు



మహాకాళి ఆలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, కాంగ్రెస్ నేత కృష్ణగౌడ్ తదితరులు



అంబర్‌పేట మహాకాళి ఆలయంలో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీ వి.హనుమంతరావు తదితరులు



గోల్నాక లక్ష్మీనగర్‌లోని దేవీనల్లపోచమ్మకు ప్రత్యేకపూజలు చేస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ దంపతులు



లోయర్ ట్యాంక్‌బండ్ కనకాలకట్టమైసమ్మ దేవాలయం వద్ద మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు



కనకాల కట్టమైసమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఆలయ చైర్మన్ గౌతమ్‌కుమార్ పటేల్ తదితరులు

వైభవంగా బోనాలు



అంబర్‌పేట మహాకాళి ఆలయంలో అమ్మవారు



జైస్వాల్‌గార్డెన్‌లో మైసమ్మ అమ్మవారు



బాపూజీ నగర్‌లో అమ్మవారికి బోనం తీసుకెళ్తున్న చిన్నారి

- కనకాల కట్టమైసమ్మ, అంబర్‌పేట మహాకాళి ఆలయాల వద్ద ఘనంగా వేడుకలు
- ఉదయం నుంచే మొక్కులు సమర్పించుకున్న భక్తులు
- అమ్మవారికి పూజలు చేసిన మంత్రులు, ఎంపీలు, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, పలువురు ప్రముఖులు

అంబర్‌పేట, ముషీరాబాద్ నియోజకవర్గాల జోన్ బృందం, జూలై 20 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో బోనాల ఉత్సవాలను వైభవంగా ర్వహించారు. కనకాల కట్టమైసమ్మ, అంబర్‌పేట మహాకాళి అమ్మవార్లకు మొక్కలు తీర్చుకునేందుకు భక్తులు పోటెత్తారు. ఆదివారం ఉదయం 4 గంటల నుంచే వేడుకలు ప్రారంభమయ్యాయి. లోయర్ ట్యాంక్‌బండ్‌లోని కనకాల కట్టమైసమ్మ అమ్మను మంత్రి శ్రీధర్‌బాబు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ ఎంపీలు అంజన్‌కుమార్ యాదవ్, వి.హనుమంతరావు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం దర్శించుకున్నారు. అంబర్‌పేట అమ్మవారిని హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేష్‌కుమార్‌గౌడ్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, బీజేపీ నాయకురాలు మాధవీలత, సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు అనుముల కృష్ణారెడ్డి, కార్పొరేటర్లు, వివిధ పార్టీల నాయకులు దర్శించుకున్నారు. అలాగే అంబర్‌పేట, బర్కత్‌పుర, కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, కవాడిగూడ, ముషీరాబాద్, రాంనగర్ , చిక్కడపల్లి ప్రాంతాల్లో కూడా బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి.

అమ్మవారిని దర్శించుకున్న స్పీకర్

బర్కత్‌పురాలోని రెడ్డి కళాశాల వద్దగల అమ్మవారి ఆలయంలో జరిగిన బోనాల వేడుకల్లో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాదరావు, ప్రభుత్వ సలహాదారు చిన్నారెడ్డి, రాష్ట్ర డీజీపీ జితెందర్, సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు ఎనముల కృష్ణారెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు విజితారెడ్డి పాల్గొన్నారు.

పకడ్బందీగా బందోబస్తు

బోనాల పండగ సందర్భంగా కనకాల కట్టమైసమ్మ దేవాలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దోమలగూడ సీఐ శ్రీనివాస్‌రెడ్డి, గాంధీనగర్ ట్రాఫిక్ సీఐ పి.వెంకటలక్ష్మి నేతృత్వంలో భారీబందోబస్తు నిర్వహించారు. బక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకున్నారు. అంబర్‌పేట ఆలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అంబర్‌పేట పోలీసులు ప్రత్యేకబందోబస్తు ఏర్పాటు చేశారు.

నేడు ఫలహారం బండి ఊరేగింపు

రాంనగర్ డివిజన్‌లోని మేదరబస్తీలో సోమవారం సాయంత్రం ఆషాఢమాసం బోనాల సందర్భంగా ఫలహారం బండి ఊరేగింపును నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు, బీఆర్ఎస్ నగర నాయకుడు రేషం మల్లేష్ తెలిపారు. ఈ ఊరేగింపు మేదరబస్తీ నుంచి రాంనగర్ చౌరస్తా మీదుగా జెమినీకాలనీ పోచమ్మ ఆలయం వరకు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్యే పద్మారావు, మాజీమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్సీ కవిత, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి హాజరవుతారన్నారు.

● ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమం సోమవారం బాకారం బొమ్మలగుడి సమీపంలో తమ నివాసం నుంచి నిర్వహిస్తున్నట్లు రాంనగర్ కార్పొరేటర్ కె.రవిచారి తెలిపారు. ఈ ఊరేగింపు బాకారం నుంచి జెమినికాలనీ పోచమ్మ ఆలయం వరకు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ హాజరవుతారని ఆయన తెలిపారు.

● సోమవారం అంబర్‌పేట మహాకాళి ఆలయం వద్ద రంగం భవిష్యవాణి కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.



జెమినీ కాలనీ పోచమ్మ ఆలయంలో మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు



కనకాల కట్టమైసమ్మ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ గ్రేటర్ సీనియర్ నేత ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు తదితరులు



రాంనగర్ పోచమ్మ ఆలయంలో జరిగిన పూజలో అడిక్‌మెట్ కార్పొరేటర్ సునీతాప్రకాష్‌గౌడ్, కమిటీ చైర్మన్ రాజేశ్వరిగౌడ్ తదితరులు



రాంనగర్ మేడిబావి బస్తీలో అమ్మవారికి పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్ఎస్ నేతలు



కవాడిగూడ జ్యోతినగర్‌లో పూజలు నిర్వహిస్తున్న ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, కార్పొరేటర్ రచనశ్రీ తదితరులు



డీడీకాలనీలో జరిగిన వేడుకల్లో బీజేపీ సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోవర్ధన్‌రెడ్డి తదితరులు



దీన్‌దయాల్ నగర్‌లో పోతరాజులు, ఫలహారబండ్ల ఊరేగింపును నిర్వహించిన ఉత్సవ నిర్వాహకులు నరేష్ తదితరులు



అమ్మవారి ఆలయంలో బోనం సమర్పించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఆయన సతీమణి పద్మావెంకటేష్, కుమార్తె డాక్టర్ దీప్తి



ఇందిరానగర్‌లో అమ్మవారి పూజల్లో పాల్గొన్న ఎంపీ అనిల్ కుమార్ యాదవ్‌ను సన్మానిస్తున్న నాయకులు



పురస్కారాన్ని బహూకరిస్తున్న అతిథులు

దాశరథి సాహిత్యం తెలుగు భాషకు కోటి రతనాల వీణ

చిక్కడపల్లి, జూలై 20 (ఆంధ్రజ్యోతి): దాశరథి కృష్ణమాచార్య సాహిత్యం తెలుగు భాషకు కోటి రతనాల వీణ అని ప్రముఖులు అన్నారు. కిన్నెర ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి త్యాగరాయ గానసభలో డా.దాశరథి కృష్ణమాచార్య శత జయంతి వేడుకల సందర్భంగా ప్రముఖ సాహితీ విమర్శకుడు డా.కసిరెడ్డి వెంకటరెడ్డికి కిన్నెర దాశరథి సాహిత్య పురస్కార ప్రదానోత్సవ సభ జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ పురస్కారం బహూకరించి మాట్లాడారు. తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన మహాకవులు ఎందరో ఉన్నారని, దాశరథి సాహిత్యం నిజాం నవాబుపై ధిక్కారస్వరంగా మారిందని అన్నారు. అధ్యక్షత వహించిన రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డా.కేవీ.రమణాచారి మాట్లాడుతూ కసిరెడ్డి వెంకటరెడ్డి ఆధునిక కాలం వివేకానందుడు అన్నారు. ఆయన దేశభక్తి జాతీయ భావం ప్రశంసనీయం అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ టి.ఉడయవర్లు, దాశరథి కుమార్తె ఇందిర, రచయిత ప్రభాకర్ తమ అభినందనలు తెలిపారు. కిన్నెర రఘురామ్, బాలకామేశ్వరరావు, డా.నాగేశ్వరరావు, సురేఖ, వీఏ.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. తొలుత దాశరథి గీతాలను గాయనీగాయకులు ఆలపించారు.

జాతీయ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

రాంనగర్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): ప్రైడ్ ఆఫ్ ఇండియా, ఐకాన్ ఆఫ్ ఇండియా 2025 జాతీయ స్థాయి పురస్కారాల ఎంపికకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆల్ ది బెస్ట్ ఆఫ్ అకాడమి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఈఎస్ఎ.నారాయణ మాస్టర్ తెలిపారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా పల్లెలు పట్టణాలలో దాగి ఉన్న సామాజిక సేవకులు, వృద్ధుల, మానసిక వికలాంగుల, అంధుల సేవకుల కరోనా నివారణ సహాయ సేవకుల, ఉపాధ్యాయులు, విద్యావంతులు, వైద్యులు, కళాకారులు, కవులు, రచయితలు, క్రీడాకారుల సేవలు, ప్రతిభను గుర్తించి పురస్కారాలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పురస్కారాలకు అర్హులైన వారు ఆగస్టు 30వ తేదీలోపు వివరాలను 9652347207 ఫోన్ ద్వారా తెలియజేయాలని ఆయన కోరారు.

పుస్తకాలను ప్రభుత్వం కొనుగోలు చేయాలి



సమాజానికి బహిరంగ లేఖ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న యాకుబ్, వేణుగోపాల్, గుడిపాటి, ఏకే.ప్రభాకర్, పసునూరి రవీందర్ తదితరులు

రాంనగర్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం పుస్తకాలను కొనుగోలు చేయాలని, గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలని, గ్రంథాలయ సెస్‌ను వాటి అభివృద్ధికి కేటాయించాలని, పాఠశాలల్లో గ్రంథాలయాలను నిర్వహించాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలుగు రాష్ట్రాల్లో మరో గ్రంథాలయ ఉద్యమాన్ని ఐక్యంగా రూపొందించాలనే ఎజెండాతో మొదటి ప్రయత్నంలో భాగంగా రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. మంచి పుస్తకం నరేష్, కవి యాకుబ్, ఎం.వేణుగోపాల్, గుడిపాటి, ఎ.కె.ప్రభాకర్, పసునూరి రవీందర్, జి.ఉమామహేశ్వర్, రమేష్‌బాబు, కందుకూరి రాము, గిరిజ, కస్తూరి ప్రభాకర్, జలాది సుధీర్, మోత్కురి శ్రీనివాస్, వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడారు. భావితరాల భవిష్యత్ కోసం తెలుగు రాష్ట్రాల్లో మరో గ్రంథాలయ ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. నేటి తరం పిల్లలు పుస్తకాలు కొనడం, చదవడం లేదని, గ్రంథాలయాలకు వెళ్లడం లేదని అన్నారు. శుభకార్యాలయాలలో పుస్తకాలు ఇచ్చే సంస్కృతి పోయిందన్నారు. పిల్లలతో పుస్తకాలను పరిచయం చేయాలని, పుస్తక సంస్కృతిని పెంచే కార్యక్రమం చేపట్టాలన్నారు. తెలంగాణ గ్రంథాలయ ఉద్యమ కమిటీని ఏర్పాటు చేసుకుని జిల్లాలు, గ్రామస్థాయి వరకు మరో గ్రంథాలయ ఉద్యమం విస్తరింపచేయాలన్నారు. ఈ సందర్భంగా మంచికంటి రచించిన సమాజానికి బహిరంగ లేఖ పుస్తకాన్ని ఆవిష్కరించారు.

'మానవత్వం నిలుపుకో' సమీక్షా సమావేశం



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆచార్య ఇనాక్ తదితరులు

చిక్కడపల్లి, జూలై 20 (ఆంధ్రజ్యోతి): మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్టీసీ క్రాస్‌రోడ్ లోని సిటీకల్చర్ సెంటర్‌లో రిటైర్డ్ ఉన్నతాధికారి వీడీ రాజగోపాల్ రచించిన మానవత్వం నిలుపుకో పుస్తకంపై సమీక్షా సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కవి సమ్మేళనంలో కవులు, రచయితలు తమ స్వీయ కవితలను వినిపించారు. వేంకటేశ్వర యూనివర్సిటీ పూర్వ వీసీ ఆచార్య కొలకలూరి ఇనాక్ ముఖ్యఅతిథిగా పాల్గొని కవులను సన్మానించారు. గద్వాల సోమన్న రచించిన వల్లంకి పిట్ట పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. రాధాకుసుమ, సీఎల్ రవీంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటస్వామి, గద్వాల సోమన్న తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు

చిక్కడపల్లి, జూలై 20 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సంస్కృతికి బోనాల పండుగ ప్రతీక అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఆదివారం బోనాల పండుగ సందర్భంగా గాంధీనగర్ డివిజన్ చిక్కడపల్లి బాపూనగర్ కాలనీలోని పోచమ్మ ఆలయంలో జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, ఆలయ నిర్వాహకులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

●బోనాల పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవడం అభినందనీయమని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ అన్నారు. గాంధీనగర్ డివిజన్‌లోని అమ్మవార్ల దేవాలయాలను ఆమె సందర్శించి పూజలు చేవారు.

రేపటి కాలం కవిత సంపుటి ఆవిష్కరణ నేడు

ముషీరాబాద్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): రేపటి కాలం కవిత సంపుటి ఆవిష్కరణ సోమవారం ఉదయం రవీంద్రభారతిలో జరగనున్నదని రచయిత ఎదురేపల్లి కాశన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రేపటి కాలం పుస్తకాన్ని శాసన మండలి సభ్యుడు గోరేటి వెంకన్న ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా విప్లవ రచయిత, ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ డాక్టర్ చింతకింది కాశీం, కవి సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ యాకూబ్, రచయితలు ఆనందచారి, జగన్‌రెడ్డి, కేంద్ర సాహితీ యువ పురస్కార గ్రహీత తగుళ్ల గోపాల్ హాజరవుతారని తెలిపారు.

బాలికతో అసభ్య ప్రవర్తన

యూసుఫ్‌గూడ, జూలై 20 (ఆంధ్రజ్యోతి): బాలికతో ఓ గుర్తుతెలియని వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నివసిస్తున్న బాలిక తండ్రి ఇంట్లో లేడు. ఈ సమయంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి చొరబడి బాలికపై అసభ్యంగా ప్రవర్తించాడు. ఆమె కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చేసరికి యువకుడు పారిపోయాడు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

రైలు ప్రయాణికుల ల్యాప్‌టాప్‌లు చోరీ

బర్కత్‌పుర, జూలై 20(ఆంధ్రజ్యోతి): ఇద్దరు రైలు ప్రయాణికుల ల్యాప్‌టాప్‌లను దొంగలు తస్కరించారు. కాచిగూడ రైల్వే సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని అబిడ్‌పేటకు చెందిన నోరి మంగళస్వప్న(20), హయత్‌నగర్‌కు చెందిన నవీన్(25) విశాఖపట్నం, మహబూబ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ వేర్వేరు రైళ్లల్లో ప్రయాణం చేశారు. వారి ల్యాప్‌టాప్‌లను దొంగలు తస్కరించినట్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.